



సమాజమే దేవాలయం... ప్రజలే దేవుళ్ళు

# చైతన్యరథం

e-paper


సంకలనం : తెలుగుదేశం పార్టీ | 15 అక్టోబర్ 2022 శనివారం - అమరావతి | సంపుటి : 1 | సంచిక : 239


వివేక హత్యకేసు విచారణలో సీబీఐకి సహకరించని పోలీస్ వ్యవస్థ

## నిందితులకు కొమ్ము కాయడం సిగ్గుచేటు

- టీడీపీ పొలిట్ బ్యూరోసభ్యులు వర్ల రామయ్య



7

## బంగారం స్మగ్లింగ్‌పై విచారణ ఎందుకు జరపటం లేదు?

- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



8

గోపాలపురం ఇన్‌చార్జిగా

## మద్దిపాటి వెంకట్రాజు

- కోవూరు ఇన్ చార్జిగా పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



6



సిఐడి చీఫ్ సునీల్‌కుమార్‌ను...

# రీకాల్ చేయాల్సిందే!

5

- 60కాదు... 60లక్షల కేసులు పెట్టుకోండి!
- చట్టంముందు దోషులుగా నిలబెట్టేదాకా వదలను
- నేను మీలా చేస్తే సాక్షి పేపర్, టీవీలు నడిచేవా?
- నైతికస్థయిర్యాన్ని దెబ్బకొట్టేందుకే నరేంద్రకు టార్చర్
- మావాళ్లు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు
- నరేంద్ర కుటుంబానికి చంద్రబాబు పరామర్శ


## మీరు పోలీసులా... ఉన్మాదులా?

- డీజీపీకి లేఖరాసినా నరేంద్రను హింసిస్తారా?
- పోలీసువ్యవస్థ ఇలా తయారవుతుందని ఊహించలేదు!
- పార్టీకి సేవలందించే అడ్వకేట్లకు అధికారంలోకి వచ్చాక అవకాశాలు
- లీగల్ సెల్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో చంద్రబాబునాయుడు



4

# మహాపురుషుడి మైలురాళ్లు



## పరిమిత క్యాబినెట్

జంబో జెట్ క్యాబినెట్లకు
భిన్నంగా పరిమిత సంఖ్యలో
మంత్రి వర్గాన్ని ఏర్పరచి
రాజ్యాంగ స్ఫూర్తిని నిలిపిన
అన్న ఎన్.టి.ఆర్.

- టి.డి జనార్ధన్

## మన చంద్రన్న


అభివృద్ధి, సంక్షేమ విజనరీ



## అంగన్‌వాడీ కేంద్రాలు

47 సం॥ల అంగన్‌వాడీ
చరిత్రలో 55,607 కేంద్రాలు
ఉంటే... 14 సం॥ల పాలనలో
28,020 కేంద్రాలను
ఏర్పరచి లబ్ధిదారులను
86,23,403కి పెంచారు
మన చంద్రన్న

- టి.డి. జనార్ధన్



ఈనాటిదా తెలుగుతేజం?
శాతవాహనుల నాడే అన్నది
గోదావరీ పావనోదార వాపూర
మఖిలభారతము మాదని
#100YearsOfNTR #NTRLivesOn




బీసీ డిక్లరేషన్ హామీలు
ఏమయ్యాయి జగన్‌రెడ్డి?
తేది : 17-02-2019
స్థలం : పశ్చిమగోదావరి జిల్లా, ఏలూరు
హామీ : 31 బీసీ కులాలను
ఓబీసీలో చేర్చి రిజర్వేషన్
115
98% హామీల అమలు అంటే ఇదేనా?
వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో
బీసీ గర్జన
నేడు
మూడున్నరేళ్లలో కొత్తగా
రిజర్వేషన్లు లేవు... స్థానిక
సంస్థల్లో 34% రిజర్వేషన్‌ను
23%కే పరిమితం
మాట తప్పి బీసీల బ్యాక్ బోన్ విరిచిన జగన్‌రెడ్డి

# మీరు పోలీసులా... ఉన్మాదులా?

- డీజీపీకి లేఖరాసినా నరేంద్రను హింసిస్తారా?
- పోలీసువ్యవస్థ ఇలా తయారవుతుందని ఊహించలేదు!
- చట్టాన్ని ఉల్లంఘించిన వారికి శిక్ష తప్పదు
- అధికారంలోకి వచ్చాక అందరి లెక్కలు తేలుస్తాం
- పార్టీకి సేవలందించే అడ్వకేట్లకు అధికారంలోకి వచ్చాక అవకాశాలు
- లీగల్ సెల్ ప్రమాణ స్వీకారోత్సవ సభలో చంద్రబాబునాయుడు



(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - అమరావతి)

రాష్ట్రంలో పోలీసులు ఇలా అయిపోతారని నేను ఎప్పుడూ ఊహించలేదని తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. నా హయాంలో ముఠాకక్షలు, రౌడీలపై ఉక్కుపాదం మోపింది ఈ పోలీసు వ్యవస్థే. అయితే ఇప్పుడు కొందరు పోలీసు అధికారులు పూర్తిగా గాడి తప్పారని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. పార్టీ కేంద్ర కార్యాలయంలో లీగల్‌సెల్ నూతన కమిటీతో ప్రమాణస్వీకారం చేయించిన అధినేత శుక్రవారం ప్రమాణస్వీకారం చేయించారు. నాడు మంచి అధికారులకు మంచి పోస్టులు ఇచ్చి ప్రోత్సహించాం. ఇప్పుడు అవినీతి అధికారులకు కీలక పోస్టులు ఇస్తున్నారని అన్నారు. కరుడుగట్టిన నేరస్తునికి అధికారం ఇస్తే ఎలా ఉంటుందో ఇప్పుడు ప్రత్యక్షంగా చూస్తున్నాం.నా 40ఏళ్లలో ఎంతోమంది ముఖ్యమంత్రులు, ప్రభుత్వాలతో పోరాడాం. ఇంతటి దుర్మార్గమైన ప్రభుత్వాన్ని చూడలేదని అన్నారు. లీగల్ సెల్ ప్రమాణ స్వీకారోత్సవంలో చంద్రబాబునాయుడు ఏమన్నారో ఆయన మాటల్లోనే...!

## టిడిపిలో లీగల్ సెల్ కీలకం!

తెలుగుదేశం పార్టీలో లీగల్ సెల్ విభాగం చాలా కీలకమైనది. అడ్వకేట్లు నల్లకోటు అసహాయులకు అండగా నిలచి న్యాయంకోసం పోరాడాలి.జాతీయ భావాలు ఉన్న ప్రాంతీయ పార్టీ తెలుగుదేశం. దేశంలో ఎన్నో చరిత్రలు సృష్టించిన పార్టీ తెలుగుదేశం. పార్లమెంట్‌లో ప్రధాన ప్రతిపక్షంగా పనిచేసిన ఏకైక ప్రాంతీయపార్టీ తెలుగుదేశం. దేశంలో అనేక కీలక సంస్కరణల్లో టీడీపీ భాగస్వామిగా ఉంది. దేశంలో శాసన, కార్య నిర్వాహక, మీడియా, న్యాయ వ్యవస్థలు కీలకం. ఏ వ్యవస్థ తప్పు చేసినా సరిదిద్దే అధికారం న్యాయ వ్యవస్థకు ఇచ్చారు. మీడియాకు కూడా రాజ్యాంగం రక్షణ కల్పించింది. తెలుగుదేశంపార్టీ ఆవిర్భావంలో 47 మంది అడ్వకేట్లకు టిక్కెట్లు ఇచ్చాం. 20మంది డాక్టర్లు, 8మంది ఇంజనీర్లు, 125మంది గ్రాడ్యుయేట్లకు టిక్కెట్లు ఇచ్చాం. విద్యావంతులను రాజకీయాల్లో ప్రోత్సహించాం. లీగల్ సెల్‌కు పనిచేసిన కనకమేడల ఇప్పుడు రాజ్యసభ సభ్యునిగా ఉన్నారు. పార్టీలో అన్నింటికంటే ముఖ్యమైన అనుబంధం సంస్థ లీగల్ వింగ్. అధికారంలోకివచ్చిన తరువాత పార్టీకి సేవలందించిన అడ్వకేట్లకు మంచి అవకాశాలు కల్పిస్తాం.

## ఫోన్ మెసేజీలు డిలేట్ చేసినా కేసుపెడతారా?

ఫోన్‌లో మెసేజ్‌ను డిలీట్ చేస్తే కూడా కేసు పెడతారా? ఎయిర్ పోర్ట్‌లో బంగారం పట్టివేత న్యూస్ ఫార్వర్డ్ చేస్తే రాజద్రోహమా? అడ్వకేట్లు తమ విధులు నిర్వహిస్తూనే పార్టీ కార్యకర్తల కోసం సమయం పెట్టండి. మనమీద తప్పుడు కేసులు పెట్టిన వారిని కట్టడి చెయ్యాలంటే ప్రైవేటు కేసులు వేయాల్సిందే. ప్రతి నియోజకవర్గంలో అడ్వకేట్లు ఒక టీంగా ఏర్పడి అక్కడి కేసులపై గైడ్ చెయ్యాలి. నేను కుప్పం పర్యటనకు వెళితే నా టూర్‌కు వచ్చిన పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టి జైల్లో పెట్టారు. కార్యకర్తలను కేసులతో హింసించిన వారిని ఎవరినీ వదిలేదు. నా జీవితంలో ఎప్పుడూ భయపడలేదు.

## సిబిఐకే దిక్కులేదు...సామాన్యుడి పరిస్థితి ఏమిటి?

వివేకా హత్య కేసులో నిందితులు చనిపోతున్నారు. అప్రూవర్‌గా మారిన దస్తగిరి ఇప్పుడు ప్రాణభయంతో ఉన్నాడు. సిబిఐకే దిక్కులేకపోతే... డ్రైవర్‌గా ఉండే నాపరిస్థితి ఏంటని దస్తగిరి అడుగుతున్నాడు. వివేకా హత్య కేసును దర్యాప్తు చేస్తున్న సిబిఐపైనే కేసులు పెట్టిన ప్రభుత్వం ఇది. ఈ రాష్ట్రంలోని ప్రజలంతా ఈ పరిస్థితులు గురించి ఆలోచించాలి. వివేకాను చంపి నారాసుర రక్త చరిత్ర అని రాశారు. ప్రభుత్వం వచ్చిన తరువాత కేసును పక్కన పెట్టేశారు. అలాంటి వాడు ముఖ్యమంత్రి అయితే రాష్ట్రం ఎలా ఉంటుందో చూడండి.

## చట్టాన్ని ఉల్లంఘించిన పోలీసులకు శిక్ష తప్పదు!

బంగారం అక్రమ రవాణాపై వార్తను ఫార్వర్డ్ చేస్తే తాడేపల్లి ప్యాలెస్ లో ఉండే వారికి కోపం వచ్చింది. అక్రమ కేసుపెట్టి అరెస్టులు చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో ప్రాథమిక హక్కులు లేవా? టీడీపీ మీడియా కోఆర్డినేటర్ నరేంద్ర ఏం తప్పు చేశాడని అరెస్టు చేశారు. నరేంద్రను పోలీసుకస్టడీలో హింసించే అవకాశం ఉందని ముందే డీజీపీతో సహా అందరికీ లేఖలు రాశాం. అయినా నరేంద్రను హింసించారు. మీరు పోలీసులా ఉన్మాదులా? ఈరోజు ఉంది... రేపు ఉంది...ఎల్లుండి కూడా ఉంటుంది. కొట్టిన వారి పేర్లు కూడా ఉన్నాయి. చట్టాన్ని ఉల్లంఘించిన అధి కారులకు శిక్ష తప్పదు. ఒక పార్లమెంట్ సభ్యుడిని కస్టడీలో హింసించిన ఘటనదేశంలో ఎప్పుడూ జరగలేదు. మన దగ్గరఎంపిని కొట్టి చంపేస్తాం అని పోలీసులే బెదిరించారు. అతను టిడిపి ఎంపి కాకపోయినా... మేం న్యాయం కోసం అండగా నిలబడ్డాం. ఒక ఎంపి రాష్ట్రానికి రాలేని పరిస్థితిని కల్పించారు. ట్రైన్ లో వస్తే అతన్ని అందులోనే అంతమొందించే ప్రయత్నం చేశారు. ఇలాంటి అరాచక పాలన అందిస్తున్న నేరస్తులను కట్టడి చెయ్యాలి. దానికి అడ్వకేట్ల సహాయం కావాలి. జర్నలిస్ట్ అంకబాబు నా బంధువు కాదు... మన పార్టీ కాదు...కానీ అక్రమ కేసుపై అడ్వకేట్లను పంపాను. రక్షణగా నిలిచాం.

## అలాచేస్తే హైదరాబాద్ అభివృద్ధి చెందేదా?

నా తరువాత వచ్చిన ప్రభుత్వాలు హైదరాబాద్ అభివృద్ధిని అడ్డుకుని ఉంటే ఇప్పుడు ఏమయ్యేది. హైటెక్ సిటీ ప్రాజెక్టులు, ఎయిర్ పోర్ట్ వంటి అభివృద్ధి పనులు తరువాత వచ్చిన ప్రభుత్వాలు కొనసాగించాయి కాబట్టే నేడు మంచి ఫలితాలు వచ్చాయి. అమరావతికి సాక్షాత్తు ప్రధాన మంత్రి శంకుస్థాపన చేశారు. ప్రతిపక్ష నేతగా జగన్ నాడు అమరావతికి అంగీకారం తెలిపారు.నాడు రాజధానికి అన్నివిధాలా జగన్ అంగీకరించారు. సిఎం మారిన ప్రతిసారీ రాజధాని మారుస్తానంటే కుదురుతుందా? రాజధాని నిర్ణయించే అధికారం పార్లమెంట్ కే ఉంది. హైకోర్టు సైతం ఇదే విషయం స్పష్టంగా చెప్పింది. మూడు రాజధానులు అంటూ ప్రాంతీయ విద్వేషాలు తెస్తున్నారు. రాజధాని నిర్ణయించే హక్కులేని ప్రభుత్వం మూడు రాజధానులు అంటూ రాష్ట్రప్రజలను మోసం చేస్తోంది.

## విశాఖను నాశనం చేశారు!

గత మూడేళ్లలో విశాఖ నుంచి అనేక కంపెనీలు వెళ్లిపోయాయి. రుషికొండకు ఒక చారిత్రక గుర్తింపు ఉంది. రుషికొండను నేడు బోడిగుండును చేశారు. పర్యావరణం విషయంలో కోర్టులు చాలా గట్టిగా ఉంటాయి. విచారణ జరుగుతున్నా కొండను కొట్టేస్తున్నారు. 72శాతం పూర్తి అయిన పోలవరంను ముంచేశారు. రాజధాని అమరావతి, పోలవరం రాష్ట్రానికి రెండు కళ్లు...వీటితో రాష్ట్రానికి ఎంతో లబ్ధి.

(మిగతా వివరాలు 5వ పేజీలో)

# సిఐడి చీఫ్ సునీల్‌ను రీకాల్ చేయాల్సిందే!

**60కాదు... 60లక్షల కేసులు పెట్టుకోండి! • చట్టంముందు దోషులుగా నిలబెట్టేదాకా వదలను • నేను మీలా చేస్తే సాక్షి పేపర్, టీవీలు నడిచేవా?**

**నైతికస్థైర్యాన్ని దెబ్బకొట్టేందుకే నరేంద్రకు టార్చర్ • మావాళ్లు రెట్టించిన ఉత్సాహంతో పనిచేస్తారు • నరేంద్ర కుటుంబానికి చంద్రబాబు పరామర్శ**

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - గుంటూరు)



తెలుగుదేశం పార్టీ మీడియా కోఆర్డినేటర్ నరేంద్రను అక్రమంగా నిర్బంధించి టార్చర్ చేసిన ఘటనపై సిఐడి చీఫ్ సునీల్‌కుమార్‌ను రీకాల్ చేయాల్సిందే. సిఐడి కార్యాలయాన్ని ప్రక్షాళన చేయాలి. మా లీడర్ నైతిక స్థైర్యాన్ని దెబ్బతీసేందుకే నరేంద్రను అన్యాయంగా టార్చర్ చేశారు. టిడిపి కార్యాలయంలో పనిచేసేవారెవరూ మీ చర్యలకు భయపడరు. రెట్టించిన ఉత్సాహం, ఉక్కు సంకల్పంతో ముందుకెళ్లి మీ అవినీతి, అక్రమాలను ప్రజాక్షేత్రంలో ఎండగడతా రని తెలుగుదేశంపార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సిఐడి పోలీసుల చేతిలో చిత్రహింసలకు గురైన దారపనేని నరేంద్ర బాబు, అతని కుటుంబసభ్యులను అధినేత శుక్రవారం సాయంత్రం గుంటూరులో పరామర్శించారు. అనంత రం చంద్రబాబునాయుడు విలేకరులతో మాట్లాడు తూ... 60 కేసులు కాదు, 60 లక్షల కేసులు పెట్టు కోండి... వారు ఏంచేస్తారో చూస్తానని తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉన్నప్పుడు నేను కూడా మీలా వ్యవహరించి ఉంటే సాక్షి పేపర్, టీవీ లను నడపగలిగేవారా అని ప్రశ్నించారు. ముఖ్య మంత్రి జగన్ చేతిలో కీలుబొమ్మలుగా మారిన కొంత మంది కళంకిత అధికారులు చట్టాన్ని చేతుల్లోకి తీసు కోవడం దుర్మార్గం. అటువంటి వారిని చట్టపరిధిలో దోషులుగా నిలబెట్టేందుకు ఏం చేయాలో అన్నీ చేస్తా మని అన్నారు. ఎంతమందిని చంపుతారు, ఎంత మందిని కొడతారో నేను చూస్తా... రాష్ట్రంలో అసలు డీజీపీ ఉన్నారా, నరేంద్రను చిత్రహింసలకు గురి చేయడం సిఐడి పోలీసుల బరితెగింపునకు నిదర్శనం. నేను పోలీసు ఉన్నతాధికారులకు లేఖరాశాక కూడా రాత్రివేళల్లో నరేంద్రను టార్చర్ చేస్తారా, గోడకుర్చీ వేయించి కాళ్లపైకి ఎక్కి తొక్కి చిత్రహింసలు పెడతా రా? ఎఎస్పీ, డీఎస్పీ ర్యాంకులో ఉండే వ్యక్తి ఇంతటి నీచమైన పనులు చేస్తారా? డీజీ ఉన్నారు, తిక్క ముఖ్యమంత్రి ఉన్నారు, కాపాడతారనుకుంటున్నారు, చట్టం ముందు ఎవరైనా తలవంచాల్సిందే... గతంలో తప్పుచేసిన పోలీసు అధికారులు ఏమయ్యారో చూసే ఉంటారు. బరితెగించి వ్యవహరించిన పోలీసు అధికారులు ప్రజలముందు సిగ్గుపడేలా చేస్తా. చట్టంముందు దోషులుగా నిలబెడతా. వారికి తగిన శిక్షపడేవరకు వదలిపెట్టబోనని చంద్రబాబునాయుడు హెచ్చరించారు.

### సిఎంను నడిరోడ్డుపై కాల్చమన్నందుకు ఏ శిక్షవేయాలి?

సోషల్ మీడియాలో పోస్టు ఫార్వార్డ్ చేసినందుకు నరేంద్రను కస్టోడియల్ టార్చర్‌చేశారు. ఎన్నికల సమ యంలో జగన్ ముఖ్యమంత్రిని నడిరోడ్డుపై కాల్చా లన్నారు, ఉరేయమని చెప్పారు. నరేంద్ర చేసింది అంతకంటే పెద్ద నేరమా? అలాగైతే జగన్‌కు ఏ శిక్ష వేయాలని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. ఇంతకు ముందు అంకబాబును రిమాండ్ చేశామని సిఐడి అధి కారులు సిగ్గులేకుండా చెబుతున్నారు. 41ఎ నోటీసు ఇవ్వకుండా అదుపులోకి తీసుకోవడంతో ఆయనకు బెయిల్ మంజూరుచేసి సిఐడి పోలీసులకు నోటీసులు ఇవ్వలేదా అని ప్రశ్నించారు.

జనం భయపడితే వారు రెచ్చిపోతారు. తిరగ బడితే పారిపోతారు. ఈరోజు నరేంద్రకైంది. రేపు ఇంకొకరికి అవుతుంది. ప్రజలంతా చైతన్యవంతులై కలిసికట్టుగా పోరాడి ఇలాంటి వ్యక్తులను కట్టడి చేయాలని పిలుపు నిచ్చారు. ఎయిర్ పోర్టులో దొంగబంగారాన్ని ఇల్లీగల్ గా తెచ్చారని, దానికి లింకు తాడేపల్లి ప్యాలెస్ కు ఉందని పత్రికల్లో చాలా స్పష్టంగా వచ్చింది.

దానిని చాలామంది సోషల్ మీడియాలో పెట్టారు. ఒకవేళ మీకు సంబంధం లేకపోతే రిజాయిండర్ ఇవ్వ కోండి... నిజాయితీ నిరూపించు కోండి. మీపై విమర్శలు చేయకపోవడానికి మీరేమైనా దేవుళ్లా అని చంద్రబాబు నాయుడు ప్రశ్నించారు.

### నరేంద్రను కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు!

మీడియా కోఆర్డినేటర్ నరేంద్ర పార్టీపై అభిమానంతో కమిట్ మెంట్ తో పనిచేస్తున్నారు. మొన్న ఆయన ఇంటికి సిఐడి పోలీసులు వచ్చి ఎలాంటి కారణాలు చూపకుండా కిడ్నాప్ చేసి తీసుకెళ్లారు. ప్రభుత్వం, సిఐడి పోలీసులను అడుగుతున్నా, ఈ రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ ఉందా? అని చంద్రబాబునాయుడు ప్రశ్నించారు. నరేంద్రను టార్చర్ చేస్తారన్న సమాచారం నాకు అందడంతో డీజీపీతో సహా పోలీసు ఉన్నతాధికారులు లేఖరాశా. నరేంద్ర భార్య సౌభాగ్యం జాతీయస్థాయి సంస్థలకు కూడా లేఖలు రాశారు. మా పార్టీ నాయకులంతా సిఐడి స్టేషన్ వద్దే ఉన్నారు. అయినా సిఐడి పోలీసులు బరితెగించి చిత్రహింసలకు గురిచేశారు.

ఈ రాష్ట్రంలో ఎవరికి రక్షణ ఉంది? మీడియాకు రక్షణ ఉందా, రోడ్డునపోయే మహిళలకు రక్షణ ఉందా? సిఐడి పోలీసులు మానవహక్కులను ఉల్లం ఘించారు. నా రాజకీయ జీవితంలో ఇటువంటి కళం కిత పోలీసు అధికారులను చాలామందిని చూశా. వారిని ఏవిధంగా కట్టడి చేయాలో నాకు తెలుసు. మా హయాంలో పోలీసులను ప్రజలకు రక్షణకల్పించే వ్యవస్థలాగే చూశాం. మీకు అడ్డులేదనుకుంటున్నా రు. మూడున్నరేళ్లు అయి పోయింది. కళ్లు మూస్తే మరో ఏడాది పూర్తవుతుంది. నూటికి 150శాతం ఈ ముఖ్యమంత్రి ఇంటికి వెళ్తారు. తప్పుడు పనులు చేసి న వారిని వదిలిపెట్టనని చంద్రబాబునాయుడు హెచ్చరించారు.

# మీరు పోలీసులా... ఉన్మాదులా?

అలాంటి ప్రాజెక్టులను నాశనం చేశారు ఇది తప్పు అనిచెబితే పోలీసులను ఇంటికి పంపుతున్నారు. కడప లో పార్టీనేత ప్రవీణ్‌రెడ్డి ఇంటిపై దాడిచేసి ఆయనపైనే కేసుపెట్టారు. మిమ్మల్నిచూసి భయపడి మనం పారిపో వా లా...సమస్యే లేదు.రాష్ట్రం కోసం పోరాడుతాం.

### ఐటీతో సత్ఫలితాలు వచ్చాయి!

రైతు బిడ్డ, కూలీల బిడ్డలు కూడా మంచి ఉద్యోగాలు చెయ్యాలని ఐటిని తెచ్చాను. 25 ఏళ్ల కంటే ముందు తీసుకున్న నిర్ణయంతో ఇప్పుడు మంచి ఫలితాలు వస్తున్నాయి. 100 ఏళ్ల భారత స్వాతంత్ర వేడుకల నాటికి ఇండియా ప్రపంచంలో మొదటి స్థానంలో ఉంటుంది. యంగ్ ఇండియా ద్వారా ఇది సాధ్యం అవుతుంది. మొన్న ఇంటర్వ్యూలో బాలకృష్ణ కూడా అన్నాడు....నాడు రాళ్ళ రప్పలు ఉన్న ప్రాంతం ఇప్పుడు ఎలా మారిందో అని అన్నారు. బాహుబలి సినిమా నాడే వచ్చి ఉంటే హైదరాబాద్ అభివృద్ధిని కూడా నాడు గ్రాఫిక్స్ అనే వాళ్లేమో అని బాలకృష్ణ అన్నారు. హైదరాబాద్ ఇప్పటి నా విజన్.....ఇప్పుడు రాష్ట్రంలో ఉన్నది వైసిపి 420 విధానం. రాష్ట్రాన్ని కాపాడుకునే బాధ్యత అందరిపైనా ఉందని చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు, ఎంపి కనకమేడల రవీంద్రకుమార్, లీగల్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు పోసాని వెంకటేశ్వర్లు, పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గన్ని కృష్ణ, పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరరావు, లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు గుడపాటి లక్ష్మీనారాయణ, పారా కిషోర్, బొద్దులూరి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షులు బొద్దాల కోటేశ్వరరావు, విద్యావతి తదితరులు పాల్గొన్నారు.

# నరేంద్రకు పరామర్శల వెల్లువ






గుంటూరు (చైతన్యరథం), అక్టోబర్ 14: సిఐడి పోలీసుల చేతిలో కస్టోడియల్ టార్చర్ కు గురై కోర్టు ఆదేశాలతో విడుదలైన టిడిపి రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపునేని నరేంద్రబాబుకు రాష్ట్రవ్యాప్తంగా నేతల పరామర్శలు వెల్లువెత్తాయి. పలువురు సీనియర్ నేతలు అరండల్ పేటలోని నరేంద్ర ఇంటికి వెళ్లి పరామర్శించగా, మరికొందరు ఫోన్ ద్వారా పరామర్శించి ధైర్యం చెప్పారు. నరేంద్రను పరామర్శించిన వారిలో టిడిపి సీనియర్ నేతలు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి, సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, ఆలపాటి రాజేంద్రప్రసాద్, నక్కా ఆనంద్ బాబు, ప్రత్తిపాటి పుల్లారావు, కొమ్మాలపాటి శ్రీధర్, జివి ఆంజనేయులు, పర్చూరి అశోక్ బాబు, బచ్చుల అర్జునుడు, ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, తెనాలి శ్రావణ్ కుమార్, మాకినేని పెదరత్తయ్య, గురజాల మాల్యాద్రి, కోవెలమూడి రవీంద్ర, మహమ్మద్ నజీర్, ముమ్మనేని వెంకటసుబ్బాసుబ్బయ్య, గోగినేని ఉమ, నన్నపనేని రాజకుమారి, పంచుమర్తి అనూరాధ, దూలంఢి రాకేష్, పుల్లా సుందరరంబాబు, మద్ది రామకృష్ణ, అన్నాబత్తుని జయలక్ష్మి, పిల్లి మాణిక్యరావు, మన్నవ మోహనకృష్ణ, నిమ్మల శేషయ్య, మద్దిరాల మ్యానీ, పోతినేని శ్రీనివాసరావు, చప్పిడి రాజశేఖర్, అబ్బూరి మల్లి, చిట్టాబత్తిన చిట్టిబాబు, కనపర్తి శ్రీనివాస్, గోనుగుంట్ల కోటేశ్వరరావు, సుఖవాసి శ్రీనివాస్, అన్నాబత్తుని జయలక్ష్మి, మర్రెడ్డి శ్రీనివాసరెడ్డి, రేగల ప్రభాకర్, గోళ్ల ప్రభాకర్, దారునాయక్, ఎస్ సి సెల్ అఖిల్, హసన్ బాషా, పర్చూరి కృష్ణ, దేవినేని శంకర నాయుడు, గుంటుపల్లి రాజకుమార్, ఫిరోజ్, బక్కబ్రహ్మం, సందిరెడ్డి గాయత్రి, రావెళ్ల వెంకటయ్య, పులివర్తి హజారు, సైదా రావు, వేములపల్లి శ్రీరాంప్రసాద్, ముత్తినేని రాజేష్, వల్లభనేని భాను, చల్లా రవికుమార్, న్యాయవాదులు కృష్ణారెడ్డి, పారా కిషోర్, హరిబాబు, చుక్కపల్లి రమేష్, రాజీవ్ ఆనంద్, కాళిదాసు, జమ్మిగుంపుల మాధవరావు, మధు, శ్రీనివాస్, జనసేన నాయకులు బోనబోయిన శ్రీనివాస యాదవ్, గారె వెంకటేశ్వర్లు, కమల్, పలువురు పాత్రికేయులు, టిడిపి కేంద్ర కార్యాలయ సిబ్బంది ఉన్నారు.



## ప్రవీణ్ కుమార్‌రెడ్డి అరెస్టు
# పోలీసు వ్యవస్థ దిగజారుడుకు నిదర్శనం

### టిడిపి అధినేత చంద్రబాబునాయుడు

అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 14: ప్రొద్దుటూరులో టిడిపి ఇంచార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఇతర టిడిపి నాయకుల అరెస్టును తెలుగుదేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు తీవ్రంగా ఖండించారు. ప్రవీణ్ ఇంటిపై వైసీపీ రౌడీమూకలు దాడిచేస్తున్నారన్న సమాచారం ఉండి కూడా పోలీసులు అడ్డుకోలేదంటే రాష్ట్రంలో రక్షణవ్యవస్థ ఎంత దిగజారిపోయిందో తెలుస్తుంది. రౌడీల దాడి నుంచి రక్షించాల్సిన పోలీసులు, దాడిజరిగాక వచ్చి బాధితుడి మీదే అక్రమ కేసు పెట్టారంటే ఏమనుకోవాలి? ప్రజల నుంచి జీతం తీసుకుంటూ వైసీపీకి ఊడిగం చేస్తున్న పోలీసుల తీరు డిపార్ట్మెంట్ కే అవమానం. ప్రవీణ్‌ను, టిడిపి నేతలను వెంటనే విడుదల చేసి, దాడికి పాల్పడ్డ రౌడీలను అరెస్ట్ చేయాలని చంద్రబాబునాయుడు డిమాండ్ చేశారు.



### రాజకీయ కక్ష సాధింపు కోసమే: లోకేష్

రాజకీయ కక్షసాధింపు కోసం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పోలీసు వ్యవస్థని భ్రష్టు పట్టిస్తున్నారని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. కొంతమంది పోలీసులు ఇండియన్ పీనల్ కోడ్‌ని గాలికొదిలి జగన్ పీనల్ కోడ్ అమలు చెయ్యడమే పనిగా పెట్టుకున్నారు. వైసిపి పాలనలో పోలీసు వ్యవస్థ ఎంతగా దుర్వినియోగం అవుతుందో చెప్పడానికి ప్రొద్దుటూరులో జరిగిన సంఘటన ఉదాహరణ. టిడిపి ఇంఛార్జ్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఇంటిపై వైసిపి రౌడీ మూకలు దాడి చేసి రాళ్లు రువ్వారు. ప్రవీణ్ ఇంటిపై దాడి జరుగుతుందనే సమాచారం ఉన్నా అడ్డుకోని పోలీసులు రివర్స్‌లో ప్రవీణ్‌రెడ్డిపై అక్రమ కేసు బనాయించి అర్ధరాత్రి అరెస్ట్ చేసారు. జగన్ రెడ్డి భాషలో రివర్స్ పోలీసింగ్ అంటే ఇదేనేమో! ప్రొద్దుటూరులో టిడిపి ఇంఛార్జ్ ప్రవీణ్‌కుమార్‌రెడ్డి తక్షణమే ప్రవీణ్‌ని, టిడిపి నాయకుల్ని విడుదల చెయ్యాలి. ప్రవీణ్ ఇంటిపై దాడి చేసిన వైసిపి రౌడీ మూకల పై కేసులు పెట్టి అరెస్ట్ చేయాలని లోకేష్ డిమాండ్ చేశారు.

## గోపాలపురం ఇన్ చార్జిగా మద్దిపాటి వెంకట్రాజు

### కోవూరు ఇన్‌చార్జిగా పోలంరెడ్డి దినేష్ రెడ్డి





అమరావతి (చైతన్యరథం), అక్టోబర్ 14: తెలుగు దేశంపార్టీ అధినేత చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు గోపాలపురం అసెంబ్లీ నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జిగా మద్దిపాటి వెంకట్రాజును నియమిస్తూ రాష్ట్ర అధ్యక్షుడు కింజరాపు అచ్చెన్నాయుడు శుక్ర వారం రాత్రి నియామక ఉత్తర్వులు విడుదల చేశారు. అదేవిధంగా నెల్లూరు జిల్లా కోవూరు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పోలంరెడ్డి దినేష్ రెడ్డిని నియమించారు.

# రాష్ట్రంలో దిగజారిన రక్షణ వ్యవస్థ

- బాధితుడిపైనే అక్రమ కేసు పెట్టిన పోలీసులు
- ప్రవీణ్ కుమార్‌రెడ్డి అరెస్ట్‌ను ఖండించిన చంద్రబాబు, అచ్చెన్నాయుడు



అమరావతి, అక్టోబరు 14(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ ప్రొద్దుటూరు ఇన్‌ఛార్జి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, ఇతర టీడీపీ నాయకుల అరెస్టులను తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రంగా ఖండించారు. టీడీపీ నేతలపై దాడి జరుగుతున్నట్లు తెలిసినా పోలీసులు అడ్డుకోలేదంటే రాష్ట్రంలో రక్షణ వ్యవస్థ ఎంత దిగజారిపోయిందో అర్థమవుతోందని చంద్రబాబు నాయుడు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రవీణ్ ఇంటిపై వైసీపీ రౌడీ మూకలు దాడి చేస్తున్నారన్న సమాచారం ఉండి కూడా పోలీసులు అడ్డుకోలేదన్నారు.

రౌడీల దాడి నుంచి రక్షించాల్సిన పోలీసులు, దాడి జరిగాక వచ్చి బాధితుడి మీదే అక్రమకేసు పెట్టారంటే ఏమనుకోవాలని ప్రశ్నించారు. ప్రజల నుంచి జీతం తీసుకుంటూ వైసీపీకి ఊడిగంచేస్తున్న పోలీసుల తీరు డిపార్ట్ మెంట్‌కే అవమానమన్నారు. ప్రవీణ్‌ను, టీడీపీ నేతలను వెంటనే విడుదలచేసి, దాడికి పాల్పడిన రౌడీలను అరెస్టు చేయాలని చంద్రబాబు నాయుడు డిమాండ్ చేశారు.

**జగన్‌రెడ్డి అండతో బరితెగించిన ప్రొద్దుటూరు ఎమ్మెల్యే శివప్రసాద్ రెడ్డి**

ఉక్కు ప్రవీణ్‌రెడ్డి ఇంటిపై వైసీపీ గూండాల దాడి దుర్మార్గమని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. నిందితుల్ని వదిలి బాధితుల్ని జైలుకు పంపాలని ఏ సెక్షన్‌లో ఉందో పోలీసులు చెప్పాలన్నారు. ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి అండతోనే ప్రొద్దుటూరు ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. దోపిడీ చేయటం, దాన్ని ప్రశ్నించిన వారిపై దాడులు చేయటం శివప్రసాద్ రెడ్డికి దినచర్యగా మారిందన్నారు. టీడీపీ ఇన్‌ఛార్జ్ ఉక్కు ప్రవీణ్‌కుమార్‌రెడ్డిపై అక్రమ కేసు పెట్టి జైలుకు పంపటం దుర్మార్గమన్నారు. ఎగ్జిబిషన్ పేరుతో ఎమ్మెల్యే పేద ప్రజల డబ్బులు దోపిడి చేశారని ఆరోపిం చారు. దీన్ని బయటపెట్టినందుకే రౌడీ మూకల్ని పంపి ప్రవీణ్ రెడ్డి ఇంటిపై దాడి చేయించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడి చేసిన నిందితుల్ని వదిలి బాధితుల్ని జైలుకి పంపాలని ఏ సెక్షన్‌లో ఉందో పోలీసులు చెప్పాలి. పోలీసులు చట్టం చెప్పినట్లు పనిచేస్తారా? లేక వైసీపీ నేతలు చెప్పినట్లు పనిచేస్తారా అని ప్రశ్నించారు. చట్టాన్ని ఉల్లంఘించి వ్యవహరిస్తున్న వారు ఎంతటివారైనా సరే చట్టం ముందు దోషులుగా నిలబెడతామని హెచ్చరించారు. నియోజకవర్గ ప్రజల్ని పీడిస్తున్న వైసీపీ ఎమ్మెల్యే సంగతి తేలుస్తామన్నారు. అక్రమ కేసులకు భయపడేవారెవరూ టీడీపీలో లేరన్నారు. ప్రవీణ్ కుమార్‌రెడ్డి, కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని అచ్చెన్నాయుడు తెలిపారు.

# బంగారం స్మగ్లింగ్‌పై విచారణ ఎందుకు జరపటం లేదు?

- బంగారం పట్టుకోవడం నిజంకాకుంటే సీసీ ఫుటేజీలు బయటపెట్టాలి
- స్మగ్లర్లను వదిలి వార్త షేర్ చేసినవారిని అరెస్ట్ చేస్తారా?
- మాజీ మంత్రి నక్కా ఆనందబాబు



అమరావతి, అక్టోబరు 14(చైతన్యరథం): బంగారం స్మగ్లింగ్ చేసిన వారిని వదిలి, దానికి సంబంధించి మీడియాలో వచ్చిన వార్తలను షేర్ చేసినవారిని అక్రమంగా అరెస్టులుచేయటం దుర్మార్గపు చర్యగా తెలుగుదేశం పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు పేర్కొన్నారు. షార్జా నుంచి బంగారం అక్రమంగా తరలిస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న సీఎంవో అధికారి భార్య ఇప్పటి వరకు ఎందుకు స్పందించలేదని శుక్రవారం ఆయన ఒక ప్రకటనలో ప్రశ్నించారు. గన్నవరం ఎయిర్ పోర్టులో 1.6 కేజీల బంగారాన్ని పట్టుకుంది నిజమా? కాదా అని అడిగారు. ఘటన జరిగి నెల రోజులైనా ఎలాంటి విచారణ జరపకుండా పోలీసులు ఎందుకు ఈ విషయాన్ని గోప్యంగా ఉంచుతున్నారని ప్రశ్నించారు. ఆమెను విచారించే ధైర్యం ఈ సీఐడీ పోలీసులకు ఉందా అని అడిగారు. ఫేస్‌బుక్‌లో పోస్టుని షేర్ చేసినందుకు 62ఏళ్ల రంగ నాయకమ్మను నోటీసులు పంపి విచారణ చేసిన పోలీసులు బంగారం స్మగ్లింగ్ చేస్తూ దొరికిపోయిన సీఎంవో అధికారి భార్యను ఎందుకు విచారించటం లేదని ప్రశ్నించారు. సామాన్యులకు ఒక చట్టం, ఉన్నత పదవుల్లో ఉన్నవారికి ఒక చట్టమా అని అడిగారు.

మీడియాలో వచ్చిన వార్తలను షేర్ చేసినందుకు సీనియర్ జర్నలిస్టు అంకబాబును, టీడీపీ మీడియా కోఆర్డినేటర్ నరేంద్రబాబును అన్యాయంగా అరెస్టు చేశారన్నారు. వాట్సాప్‌లో వచ్చిన వీడియోను ఫార్వార్డ్ చేయటం ఏమైనా దేశ ద్రోహమా అని ప్రశ్నించారు. అక్రమ కేసులు, అర్ధరాత్రి అరెస్టులు చెల్లవని తెలిసి కూడా శారీరకంగా, మానసికంగా హింసించేందుకు అరెస్టులు చేస్తున్నారని మండిపడ్డారు. ఇప్పుడు చేస్తున్న తప్పులకు పోలీసులు భవిష్యత్‌లో పశ్చాత్తాప పడక తప్పదని నక్కా ఆనందబాబు హెచ్చరించారు.

# వైసీపీది గర్జనా? బెదిరింపులకు ఆజ్యమా?

**అమరావతికి 61 శాతం మంది మద్దతు: వే2న్యూస్ సర్వే**

**డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత**



అమరావతి, అక్టోబరు 14(చైతన్యరథం): విశాఖలో వైసీపీది గర్జనా? బెదిరింపులకు ఆజ్యమా అని తెలుగునాడు అంగన్వాడీ- డ్వాక్రా సాధికార సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు ఆచంట సునీత ప్రశ్నించారు. మూడు రాజధానుల సభకు రావాలని డ్వాక్రా, అంగన్వాడీలను బెదిరిస్తారని శుక్రవారం ఆమె ఒక ప్రకటనలో పేర్కొన్నరు.

వైసీపీ ఎక్కడ సభ పెట్టినా స్కూళ్లకు సెలవులు ఇస్తారన్నారు. అంగన్వాడీ, డ్వాక్రా సంఘాల సమస్యలపై ఒక్కసారైనా దృష్టి పెట్టని వారికి సభలకు రావాలని ఎలా బెదిరిస్తారని ఆమె అడిగారు. బెదిరించి సభలకు తీసుకొస్తే ప్రజామోదం ఉన్నట్లా అని ప్రశ్నించారు. వే 2 న్యూస్ ఒక్క విశాఖ జిల్లాలో సర్వే చేయగా 61మంది అమరావతికి మద్దతు పలికినట్లు తెలిపారు. వైసీపీ పెత్తనాన్ని,దోపిడీని ఉత్తరాంధ్ర ప్రజలు అంగీకరించడంలేదని సునీత పేర్కొన్నారు.

# అసలైన వెన్నుపోటుదారుడు జగన్మోహన్ రెడ్డే

- ఎన్టీఆర్ కుటుంబంలో విభేదాలు సృష్టికి వైసీపీ యత్నం
- అన్ స్టాపబుల్ షోతోనైనా రోజా, అంబటి వాస్తవాలు తెలుసుకోవాలి
- శాసనసభ మాజీ స్పీకర్ కావలి ప్రతిభా భారతి



శ్రీకాకుళం, అక్టోబరు 14 (చైతన్యరథం): తెలుగుదేశం పార్టీలో అగస్టు సంక్షోభంపై ఇంతకాలం దుష్ప్రచారం చేస్తూ వచ్చిన వైసీపీ నేతలు అన్ స్టాపబుల్ షోలో చంద్రబాబు నాయుడు వాస్తవాలు చెప్పడాన్ని జీర్ణించుకోలేక అవాకులు, చవాకులు పేలుతున్నారని శాసనసభ మాజీస్పీకర్ కావలి ప్రతిభా భారతి మండిపడ్డారు. ప్రజలను ఎంతోకాలం మోసం చేయలేరని వైసీపీ నేతలు గుర్తించాలని శుక్రవారం ఒక ప్రకటనలో ఆమె పేర్కొన్నారు. నాడు రామకృష్ణ స్టూడియోను ధ్వంసం చేయించారని, నేడు ఎన్టీఆర్ కుటుంబంలో విభేదాలు సృష్టించడానికి ప్రయత్నిస్తున్నా ఓర్వని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం పదవి కోసం తండ్రి శవం దొరక్కముందే రాజకీయాలు చేసిన చరిత్ర జగన్మోహన్ రెడ్డిదన్నారు. అసలైన వెన్నుపోటుదారుడు జగన్మోహన్ రెడ్డేనని తెలిపారు. తల్లికి, చెల్లికి వెన్నుపోటు పొడవడంతో పాటు కాంగ్రెస్ పార్టీని కూడా నిలువునా మోసం చేశాడని పేర్కొన్నారు. జగన్మోహన్ రెడ్డి కళ్లల్లో ఆనందం కోసం మంత్రులు పిచ్చిప్రేలాపనలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. ఆనాడు అందరూ కలిసి తీసుకున్న నిర్ణయంపై చంద్రబాబుని టార్గెట్ చేస్తూ ఇంతకాలం ప్రజలను పక్కదారి పట్టించారన్నారు. ఇకపై వారిఆటలు సాగవన్నారు. అన్ స్టాపబుల్ షోలో చంద్రబాబు, బాలకృష్ణ వాస్తవాలను ప్రజలకు వివరించినట్లు తెలిపారు. రోజా తనస్థాయిని మరిచి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. అన్ స్టాపబుల్ షో చూసి ఇకనైనా అంబటి రాంబాబు, రోజా వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని ప్రతిభా భారతి హితవు పలికారు.

## టిడిపిలోకి కాసాని జ్ఞానేశ్వర్

# చంద్రన్న సమక్షంలో చేరిక

హైదరాబాద్: తెలంగాణా సీనియర్ రాజకీయ నాయకుడు, మాజీ ఎమ్మెల్సీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తన అనుచరులతో కలిసి శుక్రవారం రాత్రి టీడీపీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు గారి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. జ్ఞానేశ్వర్‌కి చంద్రబాబు నాయుడు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీటీడీపీ అధ్య క్షులు బక్కని నరసింహులు, పార్టీ ముఖ్య నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాల్సిందే!

## మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప డిమాండ్ • విజయవాడలో సత్యాగ్రహదీక్షకు సంఘీభావం



విజయవాడ(చైతన్యరథం), అక్టోబర్ 14: వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలంటూ విజయవాడ ధర్నా చౌక్ లో జరుగుతున్న సత్యాగ్రహ దీక్షకు తెలుగుదేశం పార్టీ మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప, అనంతపురం జిల్లా వాల్మీకి సంఘం నేత డివిన్ మూర్తి శుక్రవారం సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా దీక్షచేస్తున్న వారికి డివిన్ మూర్తి 10వేల రూపాయల విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపి నిమ్మల కిష్టప్ప మాట్లాడుతూ... స్వాతంత్ర్యం రాకముందు, వచ్చిన తర్వాత ఎస్టీ జాబితాలో ఉన్న వాల్మీకులను బలవంతంగా బీసి జాబితాలో చేర్చారని అన్నారు. అందుకోసమే గత చంద్రబాబు ప్రభుత్వం వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని తీర్మానాన్ని ఆమోదించి కేంద్రానికి పంపిందని తెలిపారు. వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చేందుకు ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఎందుకు ప్రయత్నించడం లేదని ప్రశ్నించారు. అన్నిపార్టీలు కలిసి వాల్మీకులను ఎస్టీ జాబితాలో చేర్చాలని ప్రయత్నిస్తుంటే... ఒగన్ మాత్రం నిశ్శబ్దంగా ఉన్నారని అన్నారు. వాల్మీకులపై సిఎం జగన్‌కు చిత్తశుద్ధి లేదని, ఎన్నికల సమయంలో వాల్మీకులను ఎస్టీలో చేరుస్తామన్న హామీని సిఎం నెరవేర్చాలని నిమ్మల కిష్టప్ప డిమాండ్ చేశారు. జమ్ము-కాశ్మీర్, తమిళనాడు, కర్నాటకలో ఉన్న కొన్ని కులాలను ఎస్టీల జాబితాలో చేర్చిన కేంద్రం రాష్ట్రంలో అంతకుముందే ఉన్న తీర్మానాన్ని ముఖ్యమంత్రి జగన్ నిర్లక్ష్యంవల్ల పట్టించుకోలేదని తెలిపారు.




# 2024ఎన్నికల్లో టీడీపీ జెండా ఎగరడమే లక్ష్యం కావాలి

- అంతకముందే పట్టభద్రుల ఎన్నికల్లో మన సత్తా చాటాలి
- మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపు
- 3మండలాల టీడీపీ నాయకులతో కీలక సమావేశం



రాప్తాడు (చైతన్యరథం),అక్టోబర్ 14: 2024 ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా టీడీపీ నాయకులు, కార్యకర్తలు పని చేయాలని.. ఇందుకోసం ఇప్పటి నుంచి ప్రణాళికలు చేయాలని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ పిలుపునిచ్చారు. రాప్తాడు నియోజకవర్గంలోని ఆత్మకూరు,అనంతపురం రూరల్, రాప్తాడు మండలాలకు చెందిన నాయకులతో రాప్తాడు తేదేపా కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మండలంలోని క్లస్టర్, యూనిట్ ఇంచార్జీలు, కన్వీనర్లు, ఇతర విభాగాలపార్టీ నాయకులు హాజరయ్యారు. ప్రస్తుతం మనం ముందు రాయలసీమ పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికలకు సమాయత్తం కావాలని సూచించారు. పార్టీ సూచించిన రాంగోపాల్ రెడ్డి విజయంపై దృష్టి సారించాలని సూచించారు. ఇందులో భాగంగా పట్టభద్రుల చేత ఓటు నమోదు చేయించే బాధ్యత తీసుకోవాలన్నారు. ఈ ఎన్నికల్లో విజయం ద్వారా 2024లో మన పార్టీ విజయానికి నాంది పలకాలని సూచించారు. బూత్ లెవల్లో ఓటర్ల నమోదు.. పార్టీ సానుభూతిపరుల ఓట్ల తొలగిస్తున్న అంశాలగురించి దృష్టిసారించాలన్నారు. మరీ ముఖ్యంగా సమర్థవంతమైన ఏజెంట్లను నియమించి.. వారి ద్వారా పూర్తి సమాచారం వచ్చేలా చూడాలన్నారు. ఎన్నికలకు ఇక ఎంతో సమయం లేదని.. ఇప్పటికే చాలా మంది దీనిపై నిర్లక్ష్యంగా ఉన్నారని.. ఇక మీద యాక్టీవ్‌గా పనిచేయాల్సిన అవసరముంది. మరో వైపు ఓట్లు తొలగింపు ఎప్పటికప్పుడు అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. దొంగ ఓట్లు చేర్చే వారి మీద నిఘా ఉంచాలని.. అలాంటి చర్యలను ఇప్పుడే అడ్డుకట్ట వేయాలని పరిటాల సునీత, శ్రీరామ్ కార్యకర్తలకు సూచించారు.



## చంద్రబాబు పరామర్శ సమయంలో విద్యుత్ సరఫరా నిలిపివేత

గుంటూరు(చైతన్యరథం), అక్టోబర్ 14: టీడీపీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రను పరామర్శించేందుకు తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు శుక్రవారం సాయంత్రం గుంటూరు అరండల్ పేటలోని ఆయన నివాసానికి వెళ్లిన సమయంలో అధికారులు విద్యుత్ సరఫరా నిలిపివేశారు. చంద్రబాబు పరామర్శకు వచ్చిన వెంటనే విద్యుత్ సరఫరాలో అంతరాయమేర్పడటంతో కారణమేమిటని ఆరా తీశారు. రోజూ ఇలాగే విద్యుత్ తీస్తున్నారా అంటూ టీడీపీ నేతలను చంద్రబాబు ప్రశ్నించగా, మీరు వస్తారనే కరెంట్ తీశారని నేతలు, కార్యకర్తలు తెలిపారు. ప్రజలంతా కలసి వైసీపీ ప్రభుత్వం పవర్ తీసే రోజులు దగ్గర్లోనే ఉన్నాయంటూ ఈ సందర్భంగా చంద్రబాబు చమత్కరించారు.

# మీరు రక్తపాతం సృష్టించినా మేము అన్నదానమే చేస్తాం!

- పేదల ఆకలి తీర్చాలన్నదే టీడీపీ ధ్యేయం
- రాప్తాడులో అన్న క్యాంటీన్ ప్రారంభించిన పరిటాల సునీత, శ్రీరామ్

రాప్తాడు (చైతన్యరథం), అక్టోబర్ 14: పేద ప్రజలను ఇబ్బంది పెడుతూ, విధ్వంసాలు సృష్టిస్తున్న వైసీపీ ప్రభుత్వానికి... అదే ప్రజలు, పేదలకు అన్నదానం చేసి కళ్లు తెరిపిస్తామని మాజీ మంత్రి పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ అన్నారు. అన్న క్యాంటీన్లు తెరవాలంటూ రాష్ట్ర వ్యాప్తంగా టీడీపీ చేస్తున్న కార్యక్రమాల్లో భాగంగా రాప్తాడులో అన్నా క్యాంటీన్ పేరుతో అన్నదాన కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. రాప్తాడు నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చిన నాయకులతో కలసి ఈ కార్యక్రమాన్ని మొదలు పెట్టారు. ఆటో నగర్‌లో ఉన్న మెకానిక్‌లు, వాహనాల డ్రైవర్లు, కార్మికులందరికీ ఉచితంగా భోజనం అందించడంతో పాటు పరిటాల శ్రీరామ్, పరిటాల సునీతమ్మగారు కూడా వారితోపాటు కలిసి భోజనంచేశారు. ఈసందర్భంగా మాజీ మంత్రి సునీత మాట్లాడుతూ తెలుగుదేశంపార్టీ హయాంలో పేదలకు ఆకలి తీర్చేందుకు అన్నా క్యాంటీన్లను ప్రవేశపెట్టినట్లు తెలిపారు. అప్పట్లో మూడు పూటలా నామమాత్రపు ధరతో భోజనం అందించినట్లు గుర్తుచేశారు. చాలా మంది పేదలకు ఆకలి తీర్చిన ఈ క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం వచ్చిన తరువాత కొన్ని కూల్చివేసి, మరికొన్ని మూతవేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వారికి అన్న క్యాంటీన్లు అనే పేరు ఇష్టం లేకపోతే.. జగన్ క్యాంటీన్లో, వైఎస్ క్యాంటీన్లు గానో పెట్టుకోవచ్చని.. కానీ పేద వారి ఆకలి మీద కొట్టడం ఏంటని ప్రశ్నించారు. ఇక నుంచి మండల కేంద్రంలో ప్రతి సోమవారం మధ్యాహ్నం అన్న క్యాంటీన్లలో ఉచితంగా అన్నదానం చేస్తామని పరిటాల సునీత, శ్రీరామ్ పేర్కొన్నారు.



## హోరువానలోనూ వడివడిగా

# అమరావతి రైతుల పాదయాత్ర!

(చైతన్యరథం ప్రత్యేక ప్రతినిధి - రాజమండ్రి)

అమరావతి రైతుల మహా పాదయాత్ర 33వరోజైన శుక్రవారం జోరువానలోనూ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా నిడదవోలులో విజయవంతంగా ముందుకు సాగింది. నిడదవోలు నియోజకవర్గం డి.ముప్పవరం లో కాటన్ విగ్రహానికి రాజధాని రైతులు పూలమాలల వేసి నివాళులర్పించారు. రాజధాని రైతుల మహాపాద యాత్రకు కొందరు వైసీపీ కార్యకర్తల సైతం మద్దతు పలకడం విశేషం. పురుషోత్తపల్లి నుంచి డి.ముప్ప వరం వరకు రైతులకు సంఘీభావంగా నడిచిన పలు వురు వైసీపీ కార్యకర్తలు వెంటనడిచారు. అమరావతి రైతుల పాదయాత్ర సందర్భంగా కొందరు వైసిపి పేటీ ఎం బ్యాచ్ హడావిడితో నిడదవోలులో స్వల్ప ఉద్రిక్తత పరిస్థితులు చోటుచేసుకున్నాయి. నిడదవోలు చేరుకు న్న రాజధాని రైతుల మహాపాదయాత్రను అడ్డుకునేం దుకు వైసీపీ శ్రేణుల యత్నించారు. నల్లబెలూన్లను ఎగురవేసి ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. స్థానిక గణేష్ సెంటర్‌లో కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గణేష్ సెంటర్‌లో అమరావతి రైతులను అడ్డుకునేందుకు విఫలయత్నం చేశారు. మరోవైపు అమరావతి రైతుల కు మద్దతుగా రైతులు భారీగా నిడదవోలు తరలి వచ్చారు. అమరావతికి మద్దతుగా100కు పైగా ట్రాక్ట ర్లతో ర్యాలీ నిర్వహించారు. అమరావతి రైతుల మహా పాదయాత్రకు అడుగడుగున జనం నీరాజనాలు పలికారు. కొవ్వూరు నియోజకవర్గ%ికీ% దాగల్లు మండలం బ్రహ్మణగూడెం, ఎస్.ముప్పవరంలో కొనసాగిన మహాపాదయాత్రలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి పెద్దఎత్తున మహిళలు, మద్దతు దారులతో వచ్చి ఘనస్వాగతం పలికారు.

### మాపై దాడికి ప్రయత్నిస్తున్నారు!

జెఏసి కోకన్వీనర్ గద్దే తిరుపతిరావు విలేకరులతో మాట్లాడుతూ...వైసిపి ఎమ్మెల్యేలు, మంత్రులు వాళ్లకు సంబంధించిన కొంతమంది వ్యక్తుల ద్వారా మాపై దాడులు చేయడానికి ప్రయత్నిస్తున్నారు... రెచ్చగొట్టేలా నినాదాలు చేస్తున్నారని అన్నారు. వారు మహిళారైతులపై అసభ్య పదజాలం ఉపయోగిస్తుంటే పోలీసులు వారికి రక్షణగా నిలవడం దురదృష్టకర మన్నారు. ప్రభుత్వ దుర్మార్గాలపై విసుగుచెందిన ప్రజలు తమకు బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. మేం వస్తున్నామని తెలిసి కొవ్వూరు బ్రిడ్జ్ రాకపోక లను వారం రోజులు పాటు నిషేధించారుమా పాద యాత్ర వల్ల రోడ్ల మరమ్మతులు చేయడం సంతో షంగా ఉందని అన్నారు. అయినప్పటికీ ప్రత్యా మ్నాయ మార్గాల ద్వారా పాదయాత్రను కొనసాగిస్తా మని స్పష్టంచేశారు.






### నేడు కొవ్వూరు నియోజకవర్గంలో పాదయాత్ర

అమరావతి మహాపాదయాత్ర 34వ రోజు శని వారం కొవ్వూరు అసెంబ్లీ నియోజకవర్గంలో కొన సాగనుంది. శనివారం ఉదయం 08:30 గంట లకు కొవ్వూరు నియోజకవర్గం ఎస్.ముప్పవరం నుంచి యాత్ర ప్రారంభం కానుంది. పశివేదులలో భోజన విరామం తీసుకుంటారు. అక్కడి నుంచి కొవ్వూరువరకు 14 కిలోమీటర్ల మేర యాత్ర కొనసాగుతుంది.








# రాజీవ్ హంతకుల విడుదలకు ఓకే

## సుప్రీంకోర్టుకు తెలిపిన తమిళనాడు ప్రభుత్వం





న్యూఢిల్లీ, అక్టోబరు 13: మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ హత్యకేసులో యావజ్జీవ శిక్ష అనుభవిస్తున్న నళిని శ్రీహరన్, ఆర్‌పీ రవిచంద్రన్‌ల ముందస్తు విడుదలకు తమిళనాడు ప్రభుత్వం ఆమోదం తెలుపుతూ సుప్రీం కోర్టులో గురువారం అఫిడవిట్ దాఖలు చేసింది. వారికి శిక్ష తగ్గించాలని 2018లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి గవర్నర్ ఆమోదం తెలపాలని పేర్కొంది. ఈ మేరకు రెండు వేర్వేరు అఫిడవిట్‌లను తమిళనాడు ప్రభుత్వం సుప్రీంకోర్టులో దాఖలు చేసింది. రాజీవ్‌గాంధీ హంతకుల క్షమాభిక్ష పిటిషనను 2018 సెప్టెంబరు 9న నిర్వహించిన రాష్ట్ర కేబినెట్ సమావేశం పరిగణనలోకి తీసుకుంది. ఆర్టికల్ 161కల్పించిన అధికారాన్ని వినియోగించుకొని, వారి జీవిత ఖైదు శిక్షను తగ్గించాలని గవర్నర్‌కు సిఫారసు చేయాలని నిర్ణయించింది.

ఆ సిఫారసులను గవర్నర్ ఆమోదం కోసం పంపారు. వాటిని రెండున్నరేళ్ల తరువాత గవర్నర్ 2021 జనవరి 27న రాష్ట్రపతి కార్యాలయానికి పంపినట్లు తమిళనాడు ప్రభుత్వం సుప్రీం కోర్టుకు తెలిపింది. గత 30ఏళ్లుగా నళిని వెల్లూరులోని మహిళా జైలులో, 29 ఏళ్లుగా రవిచంద్రన్ మదురై కేంద్ర కారాగారంలో శిక్ష అనుభవిస్తున్నారు. వీరి ముందస్తు విడుదల అభ్యర్థనపై స్పందన తెలియజేయాలని గత నెల 26న కేంద్రం, తమిళనాడు ప్రభుత్వాలను సుప్రీంకోర్టు కోరింది. ఇదే కేసులో మరో దోషి ఏజీ పేరరివాలన్‌ను విడుదల చేయాలని సుప్రీం కోర్టు ఈ ఏడాది మే 18న ఆదేశించింది.

### నవంబరు 12న హిమాచల్ ప్రదేశ్

# శాసన సభ ఎన్నికలు

న్యూఢిల్లీ, అక్టోబరు 14 : హిమాచల్ ప్రదేశ్ శాసన సభ ఎన్నికలు నవంబరు 12న జరుగుతాయని చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్ ప్రకటించారు. ఇక్కడ శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. ఓట్ల లెక్కింపు డిసెంబరు 8న జరుగుతుందని చెప్పారు. ఈ నెల 17 నుంచి 25వ తేదీ వరకు అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేయవచ్చని, నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ ఈ నెల 29 అని వివరించారు. రాష్ట్రంలో తొలిసారి ఓటు హక్కు పొందినవారి సంఖ్య 1.86 లక్షలని, 80 ఏళ్ల వయసు పైబడిన ఓటర్ల సంఖ్య 1.22 లక్షలని తెలిపారు. మొత్తం ఓటర్ల సంఖ్య 55 లక్షలని చెప్పారు.

ఎన్నికలకు సంబంధించిన బూటకపు వార్తలు, వదంతులపై నిఘా పెట్టేందుకు సామాజిక మాధ్యమాల బృందాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. 80 ఏళ్ళ వయసు పైబడినవారు, అదేవిధంగా 40 శాతం పైబడిన అంగవైకల్యంగలవారు తమ ఇంటి వద్ద నుంచే ఓటు వేసే అవకాశం కల్పించినట్లు చెప్పారు. ఈ మీడియా సమావేశంలో ఎన్నికల కమిషనర్ అనూప్ చంద్ర పాండే కూడా పాల్గొన్నారు. కాగా, గుజరాత్‌కు సంబంధించిన ఎన్నికల షెడ్యూల్‌ను ప్రస్తుతానికి ప్రకటించలేదు.

**రాజకీయంగా వేడెక్కిన హిమాచల్ ప్రదేశ్**

హిమాచల్ ప్రదేశ్‌లో ఎన్నికల వేడి పెరిగింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ రాష్ట్రంలో పర్యటించారు. అనేక అభివృద్ధి పథకాలను ప్రారంభించారు. శంకుస్థాపనలు చేశారు.

పలు బహిరంగ సభలో కూడా ఆయన మాట్లాడారు. మరో పక్క ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ స్థాయిలో తన సత్తా చాటడానికి ప్రయత్నిస్తోంది. ఢిల్లీలో అమలు చేసే పథకాల గురించి హిమాచల్ ప్రదేశ్ ప్రజలకు వివరిస్తోంది. రాష్ట్రంలోని అన్ని శాసన సభ స్థానాల్లో ఆప్ పోటీ చేయాలని నిర్ణయించింది. హిమాచల్ ప్రదేశ్‌లో 68 శాసన సభ స్థానాలు ఉన్నాయి. ఈ రాష్ట్రంలో ఒకే పార్టీ వరుసగా రెండు సార్లు విజయం సాధించిన చరిత్ర లేదు. ప్రస్తుతం బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వం కొనసాగుతోంది.

# జ్ఞానవాపి శివలింగంపై హిందువుల పిటిషన్ తిరస్కరణ

## కార్బన్‌డేటింగ్ ద్వారా కాలనిర్ధారణకు అనుమతించని వారణాసి కోర్టు



వారణాసి, అక్టోబరు 14: ఉత్తర ప్రదేశ్‌లోని వారణాసిలో ఉన్న జ్ఞానవాపి శివలింగం కాలాన్ని కార్బన్ డేటింగ్ ద్వారా నిర్ధరించాలని హిందువులు దాఖలైన పిటిషన్‌ను వారణాసి జిల్లా కోర్టు శుక్రవారం తిరస్కరించారు. శివలింగం కాలాన్ని నిర్ధరించడానికి కార్బన్ డేటింగ్ లేదా ఏదైనా ఇతర సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ చేయించేందుకు అనుమతించడం లేదని కోర్టు తెలిపింది. ఇక్కడి మసీదు ప్రాంగణంలోని శివలింగం వంటి నిర్మాణానికి కార్బన్ డేటింగ్ లేదా ఏదైనా ఇతర సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ చేయించాలని పిటిషనర్ కోరారు. పిటిషనర్ వాదనను ముస్లిం పక్షాలు వ్యతిరేకించాయి. రాయి అంటే ఆర్గానిక్ పదార్థం కాదని, కార్బన్ డేటింగ్ సాధ్యం కాదని అంజుమన్ ఇంతెజామియా మసీదు కమిటీ వాదించింది. జ్ఞాన వాపి మసీదు ప్రాంగణంలో నిర్వహించిన సర్వేలో శివ లింగం కనిపించిందని హిందూ పక్షాలు వాదిస్తున్నాయి. జ్ఞానవాపి మసీదును అంజుమన్ ఇంతెజామియా కమిటీ నిర్వహిస్తోంది. ఇది శివలింగం కాదని, ఫౌంటెయిన్ అన్నది ఆ కమిటీ వాదన. ఈ వాదనలను విన్న వారణాసి జిల్లా జడ్జి ఏకే విశ్వేశ హిందువుల అభ్యర్థనను తిరస్కరించారు.

## అంతర్జాతీయం

INTERNATIONAL NEWS

# టర్కీ బొగ్గు గనిలో పేలుడు

## శిథిలాల్లో చిక్కుకున్న 50 మంది కార్మికులు



ఐదుగురు వ్యక్తులు 350 మీటర్ల (385 అడుగులు) లోతులో, మరో 44 మంది భూమికి 300 మీటర్ల దిగువన మరో ప్రదేశంలో చిక్కుకున్నారని స్థానిక గవర్నర్ నూర్టాక్ అర్సాన్ విలేకరులతో చెప్పారు.

ఇస్తాంబుల్: ఉత్తర టర్కీలోని ఒక గనిలో పేలుడు సంభవించడంతో దాదాపు 50 మంది బొగ్గు గని కార్మికులు శుక్రవారం భూమికి వందల మీటర్ల దిగువన చిక్కుకున్నారు. వందలాదిమంది గనిలో చిక్కుకున్నట్లు టీవీల్లో ప్రసారమైన చిత్రాలు చూపించాయి.

కొందరు కన్నీళ్లతో నల్ల సముద్రం అనుకుని ఉన్న అమాస్రా పట్టణంలో ప్రవేశద్వారం దగ్గర దెబ్బతిన్న వెల్లటి భవనం చుట్టూ గుమిగూడారు. ఘటన విషయం తెలిసిన వెంటనే టర్కీ అధ్యక్షుడు రెసెప్ తయ్యిప్ ఎర్డోగాన్ అంతర్గత, ఇంధన మంత్రులను సంఘటనా స్థలానికి పంపించి సహాయక చర్యలను పర్యవేక్షించారు.ఐదుగురు వ్యక్తులు 350మీటర్ల(385 అడుగులు) లోతులో, మరో 44 మంది భూమిక 300 మీటర్ల దిగువన మరో ప్రదేశంలో చిక్కుకున్నారని స్థానిక గవర్నర్‌నూర్టాక్ అర్సాన్ విలేకరులతో చెప్పారు.

ఎనిమిది మంది మైనర్లు దెబ్బతిన్న గొయ్యి నుండి తమంతట తాముగా బయటకువచ్చి వైద్య సహాయం పొందుతున్నారని ఆమె చెప్పారు. మా రెస్క్యూ ఆపరేషన్స్ కొనసాగుతున్నాయని అర్సాన్ చెప్పారు. టర్కీకి చెందిన మాడెన్ ఈజ్ మైనింగ్ వర్కర్స్ యూనియన్ పేలుడుకు మీథేన్ గ్యాస్ ఏర్పడటమే కారణమని పేర్కొంది. అయితే అధికారులు మాత్రం ప్రమాదానికి గల కారణాలపై ఇప్పటికిప్పుడు ఒక నిర్ణయానికి రాలేమని చెప్పారు.



## ఉక్రెయిన్ విషయంలో రష్యా చేస్తున్నదంతా సక్రమమే!

### రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్

మాస్కో: ఉక్రెయిన్‌పై దాదాపు ఎనిమిది నెలలుగా సాగుతున్న దాడుల విషయం తాము చేస్తున్నదంతా సక్రమమేనని రష్యా అధ్యక్షుడు వ్లాదిమర్ పుతిన్ పేర్కొన్నారు. కీవ్ దళాలు ఖేర్సన్‌లోని ప్రధాన నగరంపై దాడికి ముందుకు సాగుతున్నాయని తెలియడంతో అక్కడి నివాసితులను విడిచి పెట్టమని కోరిన కొన్ని గంటల తర్వాత పుతిన్ తాజా వ్యాఖ్యలుచేశారు. క్రిమియా వంతెనను దాని ప్రధాన భూభాగాన్ని అనుబంధిత ఉక్రేనియన్ ద్వీపకల్పానికి అనుసంధానించే నష్టం గురించి మాస్కో ఈ సందర్భంగా గుర్తుచేసింది. ఫిబ్రవరిలో రష్యా దాడి చేయకుంటే ప్రస్తుతం మేం ఉక్రెయిన్ ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో ఉండేవాళ్లం, అప్పుడు మా పరిస్థితి దారుణంగా ఉండేదని పుతిన్ ఉన్నత స్థాయి అధికారులతో నిర్వహించిన సమావేశం తర్వాత విలేకరులతో అన్నారు. ఉక్రెయిన్ తూర్పు, దక్షిణాన భూభాగాన్ని తిరిగిపొందుతోంది. మాస్కో దండయాత్ర ప్రారంభమైనప్పటి నుండి విజయాన్ని ప్రతిజ్ఞ చేస్తూ మొదటి డిఫెండర్స్ డే పబ్లిక్ హాలిడేను జరుపుకుంది. ఇదిలావుండగా తాజా విజయాలపై జెలెన్స్కీ సోషల్ మీడియాలో సందేశమిస్తూ ప్రపంచం గతంలో కంటే మాతో ఉంది. ఇది చరిత్రలో ఎన్నడూ లేనంతగా మమ్మల్ని బలపరుస్తుందని పాశ్చాత్య దేశాల సహాయాన్ని ప్రస్తావిస్తూ చెప్పారు. క్రిమియా వంతెనపై పేలుడును పుతిన్ ఉగ్రవాద చర్యగా అభివర్ణించగా, ప్రతీకారంగా ఉక్రెయిన్‌ను రెండు రోజులపాటు రష్యా క్షిపణులతో దెబ్బతీసింది. రష్యాదాడి ఇంధన సౌకర్యాలను తాకి నీటి సరఫరాకు అంతరాయం కలిగించింది. రష్యా క్షిపణి దాడుల్లో కనీసం 20 మంది పౌరులు మరణించారు. రష్యా సైన్యానికి ఇతర లక్ష్యాలు ఉన్నాయని జెలెన్స్కీ ఆరోపించారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ పై ఉక్రెయిన్ దళాల దాడి

# నిలచిపోయిన విద్యుత్ సరఫరా

మాస్కో: సరిహద్దుకు సమీపంలో ఉన్న రష్యాలోని బెల్గోరోడ్ నగరంలో విద్యుత్ సబ్‌స్టేషన్‌పై ఉక్రెయిన్ దళాలు దాడిచేసి నిప్పుపెట్టినట్లు ప్రాంతీయ గవర్నర్ వ్యాచెస్లావ్ గ్లాడ్కోవ్ తెలిపారు. బెల్గోరోడ్‌లో ఉక్రెయిన్ దాడుల తర్వాత ఎలక్ట్రిక్ సబ్‌స్టేషన్‌లో మంటలు చెలరేగాయని గ్లాడ్కోవ్ టెలిగ్రామ్‌లో తెలిపారు. బ్యాకప్ సిస్టమ్‌ను సరిచేయడానికి, విద్యుత్ సరఫరా పునరుద్ధరణ 4గంటల సమయం పడుతుందని తెలిపారు.ఉక్రేనియన్ దాడుల తర్వాత 330,000 మంది నగరంలో ఎంత మంది ప్రజలు విద్యుత్ సౌకర్యం నిలిచిపోయి ఇబ్బందిపడ్డారో మాత్రం పేర్కొనలేదు. సోషల్ మీడియాలో పోస్ట్ చేసిన చిత్రాలు మంటల్లో ఉన్న సబ్ స్టేషన్ ప్రాంగణాన్ని చూపించాయి. మేము వీలైనంత త్వరగా అన్ని నష్టాలను సరిచేయడానికి ప్రయత్నిస్తామని గ్లాడ్కోవ్ చెప్పారు.

ఉక్రేనియన్ క్షిపణులు రైలు మార్గాన్ని తాకడంతో పాటు అనేక విద్యుత్ లైన్లను దెబ్బతిని, అనేక గంటల పాటు రైలు ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించింది. ఉక్రేనియన్ దళాలు బెల్గోరోడ్ ప్రాంతంలో ఆయుధ సామాగ్రి డిపోను గురువారం ధ్వంసం చేశాయి. అదే



రోజు బెల్గోరోడ్ నగరంలోని ఒక అపార్ట్ మెంట్ భవనం పై అంతస్తును రాకెట్ కూల్చివేసింది. అయితే ఈ ఘటనలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదు. గత వారం రష్యా- ఉక్రెయిన్ సరిహద్దులో ఉన్న తన భూభాగంలో ఫిరంగి, క్షిపణి దాడుల పెరుగుదలపై ఉక్రెయిన్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే.

# పోలీసుల తీరును నిరసిస్తూ బుద్ధప్రసాద్ సత్యాగ్రహ దీక్ష

● ముంపుకు గురైన పేద రైతుల్ని ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్



**అవనిగడ్డ (చైతన్యరథం) అక్టోబర్ 14:** కోడూరు మండలంలో దాదాపు నాలుగు వేల ఎకరాల సాగుభూమి గత మూడు సంవత్సరాలుగా ముంపుకు గురౌతుండటంతో పేద రైతులు పంటలు పండించుకోలేకపోతున్నారని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవేదన వ్యక్తం చేశారు. నాగాయలంక మండలంలో డ్రైనేజి పనులు సక్రమంగా చేపట్టకపోవడంతో వర్షాలకు ముంపుకు గురై రైతాంగం నష్టపోతుందన్నారు. గత మూడు సంవత్సరాలుగా రైతులు అనేక విధాలుగా నష్టపోతున్నప్పటికి ప్రభుత్వం ఇప్పటి వరకు ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం బాధాకరమన్నారు. గతంలో ఇదే వ్యవసాయ భూమిలో దాదాపు 30 నుంచి 40 బస్తాల ధాన్యం రైతులు పండించే వారని, ప్రస్తుతం ఆ ప్రాంతం మొత్తం ముంపుకు గురికావడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ పరిస్థితులను ప్రభుత్వ దృష్టికి తీసుకువెళ్లడానికి కోడూరులో శుక్రవారం శాంతియుత నిరసన కార్యక్రమానికి పిలుపు ఇవ్వడం జరిగిందని, కానీ పోలీసులు 149 సిఆర్.పి.సి. నోటీసులు ఇచ్చి కార్యక్రమాన్ని అడ్డుకున్నారని బుద్ధ ప్రసాద్ మండిపడ్డారు. పేద రైతుల కడగండ్లను శాంతియుతంగా ప్రభుత్వ దృష్టికి తీసుకురావడానికి చేసిన ప్రయత్నాన్ని పోలీసులు ద్వారా నియంత్రించడాన్ని ఆయన ఖండించారు. పోలీసుల చర్యలపై అసహనం వ్యక్తం చేసిన ఆయన తన స్వగృహంలోనే సత్యాగ్రహ దీక్ష చేపట్టారు. పేద రైతులకు న్యాయం చేయాలని తాను ఈ దీక్ష చేపట్టడం జరిగిందని, భారత రాజ్యాంగం ప్రసాదించిన వ్యక్తి స్వేచ్ఛను పోలీసు వ్యవస్థ ద్వారా అడ్డుకోవడం సరికాదన్నారు.

# ఎన్టీఆర్ పేరు తొలగింపుపై ఆదోనిలో రిలేనిరాహార దీక్ష

● మీనాక్షినాయుడు ఆగ్రహం



**ఆదోని (చైతన్యరథం) అక్టోబర్ 14:** విజయవాడలోని హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు తొలగించి వైఎస్ఆర్ పేరు పెట్టడం సరికాదని, ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ మీనాక్షినాయుడు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎన్టీఆర్ వర్సిటీ పేరు మార్పుపై పలువురు టీడీపీ శ్రేణులు రిలే నిరాహార దీక్ష చేపట్టారు. ఈ దీక్షకు పలువురు టీడీపీ శ్రేణులు మద్దతు పలికారు. వర్సిటీ పేరు మార్పును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. జగన్‌రెడ్డి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రాంతాలు, వ్యక్తులు, వ్యవస్థల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో జగన్‌రెడ్డికి ప్రజలే తగిన బుద్ధి చెబుతారని వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జగన్‌రెడ్డి తుగ్లక్ చర్యలకు చరమగీతం పాడాలి

● నిడదవోలులో అమరావతి రైతుల పాదయాత్రలో పాల్గొన్న టీడీపీ నేతలు



**నిడదవోలు (చైతన్యరథం) అక్టోబర్ 14:** ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అమరావతి రైతుల మహాపాదయాత్ర విజయవంతంగా పూర్తి అయ్యేందుకు తాము వెంటే ఉండి సహకరిస్తామని టీడీపీ నేతలు వెల్లడించారు. మూడున్నరేళ్లలో ఈ రాష్ట్రానికి ఏం చేశారో చెప్పుకోలేని స్థితిలో ముఖ్యమంత్రి జగన్‌రెడ్డి ఉన్నారని, కావాలనే ప్రాంతాల మధ్య చిచ్చుపెడుతున్నారని అన్నారు. అభివృద్ధి వికేంద్రీకరణ జరపకుండా పాలనా వికేంద్రీకరణ జరపడం జగన్‌రెడ్డి మూర్ఖత్వమే అవుతుందన్నారు. రాజధాని అమరావతి కోసం రైతులు తమ విలువైన భూములు ప్రభుత్వానికి ఇచ్చారని, వాటిని అభివృద్ధి చేయడం మానేసి మూడు రాజధానుల పేరుతో రాజధాని రైతుల త్యాగాలను అపహాస్యం చేస్తున్నారని అన్నారు. శుక్రవారం నిడదవోలు నియోజకవర్గం మునిపల్లె నుంచి ప్రారంభమైన అమరావతి రైతుల మహా పాదయాత్రలో తూర్పు గోదావరి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి కె.ఎస్ జవహర్, నిడదవోలు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు, ఉంగుటూరు మాజీ ఎమ్మెల్యే గన్ని వీరాంజనేయులు, మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, కొవ్వూరు నియోజకవర్గం నుంచి జిల్లా అధికార ప్రతినిధి బూరుగుపల్లి వీర రాఘవులు, నియోజకవర్గ తెలుగు రైతు కార్య నిర్వాహక కార్యదర్శి కావేటి రవిశేఖర్, రాజబాబు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం జగన్‌వి తుగ్లక్ చర్యలు

● మండిపడ్డ పాలకుర్తి తిక్కారెడ్డి



**మంత్రాలయం (చైతన్యరథం) అక్టోబర్ 14:** సీఎం జగన్ తుగ్లక్ చర్యలు తీసుకుంటున్నారని, వాటిని అడ్డుకొని తీరుతామని నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పాలకుర్తి తిక్కారెడ్డి స్పష్టం చేశారు. ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు మార్పు చేయడం జగన్ నిరంకుశత్వానికి పరాకాష్ట అన్నారు. ఈ మేరకు నియోజకవర్గ పరిధిలో పలువురు టీడీపీ శ్రేణులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలో తిక్కారెడ్డి పాల్గొన్నారు. గత 25 ఏళ్లుగా కొనసాగుతున్న పేరును... ఇప్పుడు ఎందుకు మార్చాల్సివస్తుందో చెప్పాలని డిమాండ్ చేశారు. సీఎం జగన్ కొత్త సాంప్రదాయాలకు శ్రీకారం చుడుతున్నారని, ఎన్‌టీఆర్ జోలికి వస్తే జగన్ ఇంటికే పరిమితమవుతారని హెచ్చరించారు. ఎన్‌టీఆర్ హెల్త్ యూనివర్సిటీ పేరు తొలగించి తన పతనాన్ని తానే ప్రారంభించుకున్నారన్నారు. ఎన్‌టీఆర్ సేవలు ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయాయని, ఎంతమంది ముఖ్యమంత్రులు మారినా పేరు మార్పు అనేది జరగలేదన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో వైద్య రంగానికి ప్రత్యేక గుర్తింపు తేవాలన్న ఆలోచనలో భాగంగానే హెల్త్ యూనివర్సిటీని ఎన్‌టీఆర్ నెలకొల్పారన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు ఉలిగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు చెన్న బసప్ప దేవి, వెంకటపతి రాజు, సురేష్ నాయుడు, దివాకర్ రెడ్డి, రాజా నందు, సిద్దు తదితరులు పాల్గొన్నారు.

# వరద బాధితులకు టీడీపీ నేతల అపన్నహస్తం



**అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 14:** అనంతపురం నగరంలో 3వ రోజు అనంతపురం నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి ఆదేశానుసారం మాజీ డిప్యూటీ మేయర్ గంపన్న సౌజన్యంతో మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు చేతుల మీదుగా వరద ముంపు ప్రాంతాల్లోని ప్రజలకు ఆహారం, తాగునీరు పంపిణీ చేశారు. విపత్కర పరిస్థితుల్లో, కష్టాల్లో ఉన్న ప్రజలను ఆదుకోవడంలో తెలుగుదేశం పార్టీ ముందు వరుసలో ఉంటుందనే విషయాన్ని నిరూపించామని శ్రేణులు అభిప్రాయపడ్డారు.

## రహదారిపై గుంతలు పూడ్చి తెలుగుయువత వినూత్న నిరసన



కనిగిరి (చైతన్యరథం) అక్టోబర్ 14: ప్రకాశం జిల్లా కనిగిరిలో తెలుగు యువత ఆధ్వర్యంలో మన ఊరు.. మన అభివృద్ధి పేరుతో శ్రమదానం చేశారు. గుంటలతో అధ్వాన్నంగా మారిన కనిగిరి-కొత్తూరు రోడ్డులో పలు గుంతలను వారు తమ సొంత నిధులతో మట్టి తోలించి పూడ్చారు. ఈ రహదారిపై నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయని, ఛిద్రమైన ఈ రాహదారుల్లో ఇప్పటికే ఇద్దరు మృతి చెందగా... మరికొందరికి గాయాలైయ్యాయన్నారు. రోడ్లు అధ్వానంగా ఉన్న రాష్ట్ర ప్రభుత్వం కనీసం పట్టించుకోవడం లేదని, కాబట్టే తాము శ్రమదానం పేరుతో ఈ పని చేపట్టామన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి వెంటనే రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అనంతపురంలో 1500 మందికి భోజన ప్యాకెట్లు అందజేత



అనంతపురం (చైతన్యరథం) అక్టోబర్ 14: గత నాలుగు రోజులుగా వరద నీటితో ఇబ్బంది పడుతున్న హనుమాన్ కాలనీ వాసులను పరిస్థితి చూసి టీడీపీ రాష్ట్ర నాయకులు ఎల్.మురళీధర్ చలించిపోయారు. శుక్రవారం అనంతపురంలో నాలుగవ రోజు నీటమునిగిన యువజన కాలనీ వాసులకు 1500 భోజన ప్యాకెట్లు అందజేశారు. నీట మునిగిన ఇళ్లకు తిరిగి వెళ్లి భోజనం అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు అయినటువంటి బుగ్గయ్య చౌదరి, జేఎల్ మురళీధర్, వడ్డేమని, వెంకటాద్రి, వెంకటేష్, డిష్ ప్రకాష్, రాజీవ్ కాలనీకి చెందిన అనంతపురం పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి వై.ఎస్ జిలాన్ భాష, ప్రభాకర్‌రెడ్డి, కేశవ, రాయల్ సునీల్, అనిల్ నాయుడు, స్వామి, గంగాద్రి తోపాటు, వడ్డే వాణి, రమాదేవి, నూర్జహాన్, ఫక్రుబి, చంద్రమ్మ, ఉమా, మహేష్, భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ నేతల అరెస్టు నిరసిస్తూ నిరసన



కమలాపురం (చైతన్యరథం) అక్టోబర్ 14: తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, ప్రొద్దుటూరు టీడీపీ ఇన్చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డి అక్రమ అరెస్టుకు వ్యతిరేకంగా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మాజీ కార్యదర్శి, రాష్ట్ర తెలుగునాడు ప్రజాసేవ సమితి రాష్ట్ర అధ్యక్షుడు కాశీభట్ల సత్య సాయినాథ్ శర్మ నిరసన ర్యాలీ నిర్వహించడానికి సిద్ధమవగా పోలీసులు అడ్డుకుని నోటీసులు జారీ చేశారు. శాంతి భద్రతలకు భంగం వాటిల్లే అవకాశం ఉందని, ఎలాంటి నిరసన, ధర్నా కార్యక్రమాలు చేయరాదని అందువల్ల అనుమతులు లేకుండా ర్యాలీ నిర్వహిస్తే కేసులు నమోదు చేస్తామని సాయినాథ్ శర్మ, ఆయన వర్గీయులకు పోలీసులు సూచించారు. ప్రొద్దుటూరు, సమీప ప్రాంతాలకు వెళ్ళొద్దని నోటీసులో పేర్కొన్నారు. నోటీసులు జారీ చేసి నిరసన చేయకుండా అడ్డుకోవడంపై సాయినాథ్ శర్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కో ఆర్డినేటర్ దారపనేని నరేంద్ర, ప్రొద్దుటూరు ఇంచార్జ్ ప్రవీణ్ రెడ్డిలపై అక్రమంగా కేసులు నమోదు చేసి అరెస్టు చేయడం దుర్మార్గమని సాయినాథ్ శర్మ మండిపడ్డారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కు లేకుండా పోలీసులతో అడ్డుకోవడం ప్రభుత్వ చేతకానితనానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు లేకుండా చేస్తున్న ప్రభుత్వానికి త్వరలో బుద్ధి చెప్పే రోజులు దగ్గర పడ్డాయని సాయినాథ్ శర్మ హెచ్చరించారు.

## ప్రవీణ్ కుమార్‌రెడ్డి అరెస్టు అప్రజాస్వామికం



బద్వేలు (చైతన్యరథం) అక్టోబర్ 14: ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌చార్జ్ ప్రవీణ్ కుమార్ రెడ్డిని పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని తెలుగుయువత జిల్లా ఉపాధ్యక్షులు షేక్ జహంగీర్ భాష పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక సిద్దవటం రోడ్డులోని మసీదు సెంటర్‌లో మీడియాతో మాట్లాడుతూ... డ్వాక్రా సంఘాల గ్రూపులలో ఆర్పి అవినీతికి పాల్పడింది అంటూ ధర్నా చేయడం అధికార పార్టీ నేతల కుట్రలో భాగంగానే జరుగుతుందన్నారు. కావాలనే కొంతమంది మహిళలు ధర్నా కూర్చోబెట్టిన వైసీపీ నాయకులు డ్వాక్రా సంఘాల మహిళల ముసుగులో దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. ప్రవీణ్ కుమార్‌రెడ్డి ఇంటిపై దాడి చేయడమే కాకుండా అక్రమ కేసులు పెట్టి ఇబ్బందులకు గురి చేయడం దారుణమన్నారు. ఇప్పటికైనా అధికార వైసీపీ ప్రభుత్వం ప్రతిపక్ష టీడీపీ నాయకులపై అక్రమ కేసులు మానుకోవాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు సమ్మెట బిజయ్య సలాం మోషె తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తారా? : పుత్తా నరసింహారెడ్డి





ప్రొద్దుటూరు (చైతన్యరథం) అక్టోబర్ 14: గత అర్ధరాత్రి ప్రొద్దుటూరు టీడీపీ ఇన్‌ఛార్జ్ ప్రవీణ్‌రెడ్డిని అక్రమంగా అరెస్టు చేయడాన్ని కమలాపురం నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. కడప సబ్ జైలులో ఉన్న ప్రవీణ్‌రెడ్డిని శుక్రవారం ఆయన పరామర్శించారు. ప్రశ్నించిన ప్రతి ఒక్కరిపై అక్రమ కేసులు పెట్టి ప్రభుత్వం భయపెట్టాలని చూస్తోందన్నారు. చిన్న చిన్న కేసులు సైతం మాపై పెట్టి ఇబ్బందులకు గురిచేయాలని చూడటం బాధాకరమన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## దారపనేని నరేంద్రను పరామర్శించిన టీడీపీ నేతలు



గుంటూరు (చైతన్యరథం) అక్టోబర్ 14: టీడీపీ మీడియా కోఆర్డినేటర్ దారపనేని నరేంద్రను గుంటూరులోని ఆయన నివాసంలో ఎమ్మెల్సీ బచ్చుల అర్జునుడు, వీరంకి గురుమూర్తిలు పరామర్శించారు. సిఐడీ పోలీసులు అదుపులోకి తీసుకొని కోర్టు బెయిల్ మంజూరు చేసిన నేపథ్యంలో గుంటూరులోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించి కేసు నమోదు, అరెస్టుకు సంబంధించిన విషయాలు అడిగి తెలుసుకున్నారు. ప్రశ్నించే వారిని అధికార పార్టీ వేధింపులకు గురిచేస్తోందని, అక్రమ అరెస్టులకు గురిచేయడం సరైందికాదన్నారు. నరేంద్రకు తాము అండగా ఉంటామని నేతలు భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.


ధవళేశ్వరం బ్రిడ్జి పరిస్థితి ఇలా ఉంటే,
దీనికి మరమ్మత్తులు ఉండవు కానీ,
రోడ్ కమ్ రైల్వే బ్రిడ్జిని బాగు చేస్తారట..
అమరావతి రైతులు,
మహిళల పాదయాత్రకి
వణుకుతున్న జే-గ్యాంగ్


రాజధానిపై
జగన్నాటకం
చేస్తున్నదంతా
జగన్మాయ
ఆడుతున్నదంతా
జగన్నాటకం